# అడల్ట్స్ ఓన్లీ కథ



# రెండో పురుషార్థం

చక్కగా దిండుకి ఆనుకుని పక్క మీద కాళ్ళు జాపుకుని పుస్తకం చదువుకుంటున్నాడు మనోజ్.

అటాచ్డ్ బాత్‌రూమ్ తలుపు తీసుకుని బయటికి వచ్చింది ముక్త. టవల్‌తో మొహం తుడుచుకుంటూనే బాల్కనిలోకి వెళ్ళి టవల్ ఆరేసింది.


ఆమె బాల్కని తలుపు మూస్తుంటే పుస్తకాన్ని మూసి అటు తిరిగాడు మనోజ్. ''ఓ! కొత్త నైటీనా? చాలాబాగుంది'' అన్నాడు.

సాధారణంగా అలాంటి ప్రశంసకి ఎట్‌లీస్ట్ చిరునవ్వు అయినా బదులుగా లభించాలి కదా! కానీ ముక్త మాత్రం ముక్తసరిగా ''నిజంగా బాగుందా?'' అంది.

ఆమె అన్న విధానానికి మనోజ్ వెంటనే ఎటెంషన్‌లోకి వచ్చాడు. కాస్త పరీక్షగా నైటీ వంక చూశాడు. అప్పుడు గుర్తుకి వచ్చింది అతనికి. రెండు మూడునెలల క్రితం అతను సెల్క్ట్ చేసిన నైటీ కాదని, బాగాలేదన్న ఈ నైటీ కొన్నందుకు ముక్తతో చిన్న సైజ్ పోట్లాట పెట్టుకున్నాడు మనోజ్. ఆ సంగతి పూర్తిగా మరిచిపోయాడు అతను. అయితే ఆ నైటీని ఇన్నాళ్ళు దాచి ఇప్పుడు ధరించి తననుండి బాగుందన్న కామెంట్ రాబట్టి తద్వారా తనని ఫూల్ చేసిన భార్య తెలివితేటలకి ఎలా స్పందించాలో అతనికి అర్థం అవలేదు. పాగిడితే పుణ్యం సంగతి తెలియదుకాని ఆ రాత్రి పడుచు జంటలన్నీ ఎదురుచూసే పురుషార్థం దక్కే అవకాశాలు ఎక్కువ అవుతాయని మాత్రం అతనికి తోచింది. వెంటనే అమలులోకి పెట్టాడు.

''ముక్తా! ఆ షాప్‌లో కళ్ళు మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతిలో నేను సరిగా గ్రహించలేకపోయాను కానీ ఈ నైటీ నీకు అద్భుతంగా సూట్ అయింది. ఎంతయినా నీది గొప్ప సెలక్షన్'' పుస్తకం గుద్ది మరీ చెప్పాడు.

పెదవిని పంటితో నొక్కి ప్రయత్నం మీద నవ్వు ఆపుకొంటున్నది ఆమె. మనోజ్ ఆతృత ఆమెకి తెలుసు. ఆ మాటకి వస్తే అతని కౌగిలిలో కరిగిపోవాలన్న తలపు ఆమెకీ ఉంది. అతన్ని ఊరించి కాని దగ్గరవకూడదని ఆమె నాటకం ఆడుతున్నది. 'ఈయనగారు ప్రాధేయపడితేనే రంజుగా ఉంటుంది' అనుకుంటూ అతని మాటలలో వ్యంగ్యం ఉందా అన్నట్లు సూటిగా చూసింది ముక్త.



మొహంలో ఇంకాస్త సిన్సియారిటీని చూపిస్తూ పుస్తకాన్ని దిండుకింద పెట్టేశాడు మనోజ్. మంచం మీద దొర్లుకుంటూ ఆమెకి దగ్గ

శ్రీఉదయిని

శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన

రయిపోయి అందుకున్నాడు. అతను ఇంకాస్త దగ్గర య్యేలోగా ముక్త అంది. ''ఓ చిన్న సాయం చేయాలి మీరు..'' పక్కనే ఉన్న టేబుల్‌పైన ఉన్న కాయితాలు అందుకుని అతని పక్కన కూర్చుంది.

అతనికి అవి అందించి ''నా ఖర్చులు నాకు అంతుపట్టటం లేదు. కొంచెం ఇవన్నీ యాడ్ చేసి లెక్క సరిచూడండి'' అంది.

బెడ్‌రూమ్‌లో ముద్దులూ మురిపాలు తప్ప పద్దులూ లెక్కలూ చూడకూడదని అనబోయి ఆగాడు మనోజ్. ఈ అంతరాయం వల్ల రెండు నిముషాలు వృధా అవుతాయేమో అంతే! కాని వాదన మొదలుపెడితే ఆమె మూడ్ చెదిరే అవకాశం ఉంది, అప్పుడు అసలుకే మోసం వస్తుంది అనుకుని గబగబా ఆ లెక్కలు పూర్తిచేశాడు.

ఆమె అవి చూసి తృప్తిపడి ఆ కాయితాలు టేబుల్‌పైన ఉంచింది. అతని వంక తిరిగి నవ్వింది.

అతను కుడికన్ను నలుపుకోసాగాడు.

''ఏమయింది?'' కాసింత కంగారుగా అడిగింది ముక్త.

''అవన్నీ వరసగా కూడాను కదా..'' మనోజ్ అమాయకంగా అంటూ పాట అందుకున్నాడు. ''కుడికన్ను అదిరెనే కూడిన తరుణాన.''

అతని చిలిపితనం అర్థం చేసుకుని ముక్త పగలబడి నవ్వింది. పక్కన కూర్చుని అతని భుజం పైన తల వాల్చింది. అతను ఆమెని దగ్గరగా హత్తుకున్నాడు. అది చాలదన్నట్లు ఆమె అతనికి ఇంకా దగ్గరగా సద్దుకుంది. ఇద్దరి మనసులలో ఆ పాట శ్రావ్యంగా వినబడసాగింది. అదోరకమయిన మత్తులో కొన్నిక్షణాలు మధురంగా గడిచాయి. ఇద్దరిలో తీయని తపన తారాస్థాయికి చేరింది.

సరిగా అప్పుడు టెలిఫోన్ మోగింది. ఉలిక్కిపడి విడివడి అప్రయత్నంగా గోడ మీద ఉన్న గడియారం వంక చూసింది ముక్త. పదిగంటలు కావస్తున్నది. ఇప్పుడు ఎవరు చేశారా అనుకుంటూ లేవబోయింది. మనోజ్ ఆమెని మళ్ళీ అల్లుకున్నాడు. ''మోగి మోగి అదే ఆగిపోతుందిలే!'' అన్నాడు.

''ప్లీజ్..'' అంది ముక్త.


అయిష్టంగా ఆమెని వదిలాడు మనోజ్. ముక్త హాల్‌లోకి వెళ్ళింది.

టెలిఫోన్‌లో సంభాషణ అయిపోయాక కూడా ఆమె బెడ్‌రూమ్‌లోకి రాకపోవటంతో మనోజ్ అసహనంగా అన్నాడు. ''ముక్తా! ఏం చేస్తున్నావు?''

అప్పటికే ఆన్ అయిన టి.వి శబ్దంతో కలిసి ముక్త గొంతు వినబడింది. ''రండి.. రండి.. ఇప్పుడు స్టార్ వన్‌లో మంచి ప్రోగ్రాం ఉందిట. మా ఫ్రెండ్ శైలజ ఫోన్ చేసింది''

మనోజ్‌కి కోపం ముంచుకు వచ్చింది. అయినా కంట్రోల్ చేసుకుంటూ హాల్‌లోకి వెళ్ళాడు. ''ఆ శైలజా దేవిగారికి పనీ పాటా, మొగుడూ భర్తా, సమయం సరసం, మంచీ మర్యాదా, బుద్ధీ జ్ఞానం ఇలాంటివి ఏమీ లేవా? పెళ్ళయి నాలుగు నెలలు నిండని స్నేహితురాలి ఇంటికి రాత్రి పదిగంటలకి ఫోన్ చేసి ఫలానా ప్రోగ్రాం బాగుంటుంది. మీ ఆయన్ని, మీ ప్రోగ్రాములని వదిలిపెట్టి ఆ టి.వి ప్రోగ్రాం చూడు అని సలహా ఇస్తుందా? సలహా!?'' ముక్త మొహాన్ని రెండు చేతులతో పట్టుకుని కొంచెం గట్టిగానే అడిగాడు. అతని రక్తం ఉడికిపోతున్నది. ఈ టీవీ ప్రోగ్రాం అయ్యేసరికి పదకొండు అవుతుంది. అప్పుడు ముక్త 'అమ్మో! మళ్ళీ పొద్దున్నే లేవాలి. ఇద్దరం ఆఫీసులకి వెళ్ళాలి కానీ గుడ్‌బాయ్‌లాగా అటు తిరిగి పడుకోండి బాబూ!'' అంటుంది. ఇందాకటి నుండి కుడికన్ను ఎప్పుడు అదురుతుందా అని ఎదురుచూసిన తనకి నిరాశ తప్పదా?'

అతని ఆత్రానికి ముక్త పకపకా నవ్వింది ''చాలా మంచి ప్రోగ్రాం. గీతాదత్ పుట్టినరోజు సందర్భంగా



## ఐష్ 'గురు' భక్తి

ఐశ్వర్యారాయ్ దాదాపు పదేళ్ల క్రితం మణిరత్నం 'ఇద్దరు' సినిమాతో దక్షిణాదికి పరిచయం అయింది. ఆ తర్వాత ఆమె బాలీవుడ్‌లో అనేక సినిమాల్లో నటించింది. ఇన్నాళ్లకి ఆమె మణిరత్నం దర్శకత్వంలో 'గురు' సినిమాలో నటిస్తోందిప్పుడు. ఈ దశాబ్ద కాలంలో ఎందరో దర్శకులతో పనిచేసినా మణిరత్నం అంటే ఐశ్వర్యకి వున్న భయం, భక్తీ ఏమాత్రం సడలలేదట. ఆ మాట ఆమెనే స్వయంగా చెప్పుకుందీమధ్య. మణిరత్నం గారు సినిమా తీసే పద్ధతే వేరు. ఆయన షాట్ ఓకే అనేవరకూ టెన్షన్‌గా వుంటుంది నాకు. ఎంతో పర్ఫెక్ట్‌గా ఆయన పనిచేయడమే కాదు, ఆర్టిస్టుల్నీ అలాగే చేయిస్తారు. అందుకే ఆయనంటే నాకు అంత గౌరవం అంటుంది ఐశ్వర్యారాయ్.

శ్రద్ధాంజలి. ఎన్ని మంచి పాటలు వినచ్చో.''

''గీతాదత్తా..ఎవరావిడ..అసలు ఎందుకు పుట్టింది. అయినా అంత పాత బ్లాక్ అండ్ వైట్ పాటలు ఏం చూస్తావు. అంతగా వినాలంటే రేపు ఆవిడ పాడిన సిడిలు రెండు కొనుక్కో'' మనోజ్ బేరం పెట్టాడు.

''డాడీకి గీతాదత్ పాటలు అంటే ఎంత ఇష్టమో తెలుసా? ఇప్పుడు నేను ఈ ప్రోగ్రామ్ విని ఆయనకి మెయిల్ ఇస్తే ఎంత సంతోషిస్తారో!'' ముక్త ఒళ్ళు మరిచిపోయినట్లు అంది.

కూతురు ఈ ప్రోగ్రామ్ చూస్తే ఎక్కడో అమెరికాలో ఉన్న మామగారు ఎందుకు సంతోషిస్తారు అన్న ప్రశ్న ఆటోమాటిక్‌గా మనోజ్‌కి కలిగింది. కానీ అంతకంటే త్వరగా పరిష్కరించాల్సిన సమస్య ఇంకోటి ఉంది. అందుకనే మనోజ్ వ్యంగ్యంగా నవ్వాడు. ''కొత్తగా పెళ్ళయినవాళ్ళు వినాల్సిన పాటలు ఇవి కావు. 'మేరా సుందర్ సప్నా బీత్‌గయా' అని అలా విషాద గీతాలు పాడుతుంటే పనికట్టుకుని విని మరీ మూడ్ చెడగొట్టుకోవటం ఏం బాగాలేదు''

''ప్లీజ్! మీ గోల ఆపండి. హృదయానికి హత్తుకునే ఆ పాటని సరిగా విననీయండి'' ముక్త వాల్యూమ్ పెంచింది.

రిమోట్ ముక్త చేతిలోంచి లాక్కుందామని విఫల యత్నం చేశాడు మనోజ్.

ముక్త ఆ ప్రోగ్రాం చూడటంలో లీనమయిపోయింది. ''చూడండి..చూడండి..ఇంత విషాదాన్ని పలికించిన ఆ గొంతు ఇప్పుడు 'బాబూజీ ధీరే చల్‌నా ప్యార్ మే జరా సంభల్‌నా' అని హుషారుని, చిలిపితనాన్ని ఎలా కలబోసి వీనుల విందుగా మారుతుందో వినండి..'' అని ముక్త రకరకాల వ్యాఖ్యానాలు చేయటం మొదలుపెట్టింది.

ఆనాటి పేపర్‌లో టెండర్ ప్రకటనలు చదువుతూ టీవీకి వీపు చూపిస్తూ పది నిముషాలు ఓపికగా కూర్చున్నాడు మనోజ్. ఈ ప్రోగ్రాం పదకొండు వరకూ నడుస్తుందనీ అంతవరకూ ముక్త అలా చూస్తూనే ఉంటుందనీ ఆ తరువాత మామగారికి మెయిల్ ఇచ్చిగాని బెడ్రూమ్‌కి రాదని అప్పటికి అతనికి స్పష్టంగా తెలిసిపోయింది. కోపం అంతా ప్రతిఫలిస్తుండగా నేలని గట్టిగా తన్నుకుంటూ బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు.

ముక్త మాత్రం ఆ ప్రోగ్రాం బాగా ఎంజాయ్ చేసింది. ప్రోగ్రాం అయ్యేసరికి పదకొండు దాటింది. అప్పుడు స్పృహలోకి వచ్చింది ముక్త. మనోజ్ అలిగితే పరవాలేదు. ఎలా అయినా బుజ్జగించవచ్చు. కోపం హద్దుదాటితే? తండ్రికి మెయిల్ ఆ మర్నాడు ఇవ్వచ్చులే అనుకుంది. మనోజ్‌ని ఎలాగయినా ప్రసన్నం చేసుకోవాలి!

ఆమె బెడ్‌రూమ్‌లోకి అడుగు పెట్టేసరికి మనోజ్ గాఢనిద్రలో ఉన్నట్లున్నాడు. నిజమా? నటనా?

అతనికి పక్కగా కొంచెం దూరంలో ఫోటో ఆల్బమ్ ఉంది. అంత అత్యవసరంగా ఆ ఆల్బమ్‌తో అతనికేం పని తగిలిందో ముక్తకి అంతుపట్టలేదు. అతన్నే అడిగితే సరి అనుకుంది.

అతన్ని ఆనుకుని కూర్చుంది. ముడి విప్పిన జుట్టు అతని మెడకి తగిలేలాగా వదిలింది. అతనిలో కదలిక రాలేదు. 'ఈ ఆల్బమ్ మీరే తీశారా?'

కొంచెం కదిలి మనోజ్ ఆవలించాడు. ''నేనే తీశాను.''

మనోజ్ మెలకువగానే ఉండి నటిస్తున్నాడు! ముక్త అమ్మయ్యా అనుకుంది. ''ఎందుకు తీశారు?'' అతని మీద వాలి చెవిలో గుసగుసగా అడిగింది. అతనికి కితకితలు ఎక్కువని ఆమెకి తెలుసు. ముంగురులని, పెదవులని, వేళ్ళ కొసలని ఎలా ఉపయోగిస్తే అతను ఎక్కువగా స్పందిస్తాడో ఆమెకి క్షుణ్ణంగా తెలుసు.

ఆ దాడిని తట్టుకోలేక ఆమె దారికి వచ్చాడు మనోజ్. కళ్ళు తెరిచాడు. ''నీ ఫ్రెండ్స్‌లో ఆ శైలజ ఎవరో గుర్తుకిరాలేదు. ఆల్బమ్ చూసి ఆవిడగారి మొహాన్ని గుర్తుకి తెచ్చుకుని మరీ తిట్టుకున్నాను. అర్థమయిందా?'' అన్నాడు. ఆవలించి ''నాకు నిద్ర వస్తున్నది'' అన్నాడు తన అలకని ప్రదర్శిస్తూ.

''అదే నాకు మండుద్ది'' ముక్త అంది.

మనోజ్ అప్రయత్నంగా కళ్ళు తెరిచాడు. ఆమె వంక తిరిగి ''ఆ భాష ఏమిటి?..ఆ పద ప్రయోగం ఏమిటి?'' అడిగాడు.

''అహ్హహ్హహహహహా!'' నవ్వింది ముక్త.


''ఆ నవ్వేమిటి? కొంచెం ఉంటే దడుసుకునేవాడ్ని'' అతనిలో నిద్ర ఛాయలు ఏమాత్రం మిగిలినా అవీ ఎగిరిపోయాయి.

అతని తలని ఒళ్ళోకి లాక్కుంది ముక్త. నేను అలా అనకుండా మామూలుగా ''అందుకునే నాకు కోపం వస్తుంది అని స్వచ్ఛంగా అంటే మీరు నో ప్రాబ్లెమ్ అనేసి అటు తిరిగి ఇంచక్కా పడుకునేవారు. కానీ నేను మండుద్ది అనగానే కళ్ళు తెరిచారు. అలా నవ్వగానే ఇంకో ప్రశ్న వేశారు. కాబట్టి అలా యాసగా మాట్లాడితే లాభాలున్నాయి అని ఒప్పుకోవాలి!''

''లాభాలా? ఏ లాభాలు? ఎవరికి

# వుమెన్ బాడీగార్డ్స్!

**గ్లామరస్ సినీ భామలు పబ్లిక్ ఫంక్షన్లకి వెళ్తే చాలా రిస్కే. పోకిరి మూకల బారి నుంచి సమస్యని ఎదుర్కోవాల్సి వుంటుంది. ఇటీవల తనుశ్రీ దత్తా కూడా గుజరాత్‌లో ఓ డాండియాకి హాజరైందిట. జనాలతో కూడిన ఫంక్షన్ అది. సోయగాల భామ కళ్లముందు కనిపిస్తుంటే తుంటరి మగాళ్ల గురించి చెప్పేదేముంది. ఒక్కసారిగా తనుశ్రీని చుట్టుముట్టిన ఆ జనం ఆమెని నానా అవస్థలకీ గురిచేస్తుంటే ఠక్కున కొంతమంది ఆడాళ్లు ఆమెచుట్టూ వలయంలా ఏర్పడి బాడీగార్డుల్లా క్షేమంగా తనుశ్రీని బయటకి తీసుకెళ్లారట. దీంతో తనకి వుమెన్ బాడీగార్డ్స్‌ని పెట్టుకుంటే ఎలా వుంటుందనే ఆలోచన తనుశ్రీతోపాటు మరి కొంతమంది బాలీవుడ్ భామలు ఆలోచిస్తున్నారట.**



లాభాలు?'' అయోమయంగా అడిగాడు మనోజ్.

''లాభాలే! అలా మాట్లాడేసరికే కదా ఇలా గుడ్‌బాయ్‌లాగా నాకు లొంగిపోయారు. అలక మరిచిపోయి నా మాటలు విన్నారు'' కిలకిలా నవ్వింది ముక్త.

తర్కించకుండా తీయంగా సరెండరయితే చాలా లాభాలుంటాయి అనుకున్నాడు మనోజ్.

ఆ మర్నాడు చాలా ఆలస్యంగా నిద్ర లేచారు. ''చూడండి! ఎంత పొద్దెక్కిందో..'' అంటూ హడావిడి పడుతూ లేచింది ముక్త.

''ఏదీ ఆ ఆల్బమ్ ఏదీ? అంతా ఆ శైలజమ్మ వల్లనే!'' అన్నాడు మనోజ్.

హడావిడి పడుతూ ఇద్దరూ తయారయి ఎలాగయితేనేం ఆఫీసులకి సమయానికి చేరగలిగారు.

సాయంకాలం ముక్తకే కాక మనోజ్‌కి కూడా ఆఫీస్‌లో పని ఎక్కువయి ఆలస్యంగా వచ్చాడు. మళ్ళీ డిన్నర్ కోసం హడావిడి పడాల్సివచ్చింది.

దాంతో భోజనాల దగ్గర కానీ క్రితం రాత్రి చూసిన ప్రోగ్రాం గురించి చెప్పే అవకాశం ముక్తకి దొరకలేదు. 'చాలాబాగుంది ఆ ప్రోగ్రాం! నిజంగా..'

'నో! నేనేం వినదల్చుకోలేదు' ఫర్మ్‌గా చెప్పాడు మనోజ్. ''నువ్వూ నీ ఫ్రెండు ఆ శైలజాదేవిగారూ ఎంత ముచ్చటపడ్డా నేను మాత్రం ఒక్క ముక్క కూడా ఆ ప్రోగ్రాం గురించి వినదల్చుకోలేదు. నాకు చాలా చాలా చాలా చాలా కోపం వచ్చిందన్న మాట!''

ముక్త నవ్వింది. ''ఓకే మీ ఇష్టం! అయితే ఓ చిన్న హెచ్చరిక. ఆ ప్రోగ్రాం అయిపోలేదు. ఇంకా చాలా ఎపిసోడ్స్ ఉన్నాయిట!''

మనోజ్ ఆ హెచ్చరికని తేలికగా తీసుకున్నాడు.

పదికి ఇంకా రెండు నిముషాలు ఉండగా మళ్ళీ ఆ రాత్రి కూడా ఫోన్ మోగింది. ముక్త వంక సీరియస్‌గా చూసి 'నేను తీస్తాను..' అంటూ కదిలాడు మనోజ్. శైలజ ఏదో కుట్ర పన్నిందన్న అనుమానం వచ్చింది అతనికి. ఇప్పటికే ముక్త అయిదు నిముషాలకో ఆవలింత చొప్పున నిద్ర సంకేతాలని వదులుతూనే ఉంది. ఫలానా ప్రోగ్రాం బాగుంది చూడు అని చచ్చు సలహా ఇవ్వటానికి ఇప్పుడు శైలజ ఫోన్ చేస్తే సహించి ఊర్కోకూడదు అనుకున్నాడు మనోజ్ రిసీవర్ ఎత్తుతూ.

''హలో! నేను శైలజని మాట్లాడుతున్నాను''

''ముక్త నిద్రపోతున్నదండీ..'' అని చెప్పాలా, ''మా ఇంట్లో టి.వి పని చేయటం లేదు'' అని అంటే బాగుంటుందా అని అతను ఓ నిర్ధారణకి రాకుండానే శైలజ అంది. ''ఆ ప్రోగ్రాంలో సెకండ్ పార్ట్ ఈరోజు రాదు, వచ్చే సోమవారం వస్తుందని ముక్తకి చెప్పండి. ప్రతి సోమవారం ఒక్కో పార్ట్ చూపిస్తారన్నమాట. గుడ్‌నైట్!''

గుడ్‌నైట్ చెప్పాలన్న కనీస మర్యాదని కూడా పాటించకుండా ఫోన్ పెట్టేశాడు మనోజ్.

అతను బెడ్‌రూమ్‌లోకి వెళ్ళేసరికి ముక్త గాఢనిద్రలో ఉంది. జస్ట్ రెండు నిముషాల క్రితం మెలకువగా ఉంది. అంతలో నిద్ర ముంచుకు వచ్చిందన్న మాట! 'క్రితం రాత్రి తన కోపాన్ని పోగొట్టటానికి తన ముచ్చట తీర్చటానికి కష్టమయినా పన్నెండింటి వరకూ మెలకువగా ఉంది. పైగా ఈరోజు ఆఫీస్‌లో కూడా పని ఎక్కువగా ఉందని చెప్పింది. బాగా అలిసిపోయి పాపం నిద్ర ఆపుకోలేకపోయిందన్నమాట!' ముక్త పైన జాలితో పాటు శైలజ పైన కోపం పెరిగింది అతనికి.

మనోజ్‌తో వాదించి ప్రతి సోమవారం మిగిలిన ఎపిసోడ్‌లన్నీ చూసింది ముక్త.

ఆ తరువాత వారం రోజుల పనిమీద మనోజ్ కాంప్‌కి వెళ్ళాడు. అతను వెళ్ళిన మూడురోజులు భారంగా గడిచాయి. ఆ మర్నాడు కళ్ళు తిరిగినట్లయి డాక్టర్ దగ్గరికి వెళ్ళింది ముక్త. ఆవిడ సలహా మీద టెస్ట్‌లు చేయించుకుని రిపోర్ట్ కోసం శైలజని తీసుకు వెళ్ళింది. ప్రెగ్నన్సీ అన్న శుభవార్త కన్‌ఫర్మ్ చేసుకుని పక్కన మనోజ్ లేనందుకు బాగా ఫీలయింది ముక్త. 'ఆ ఆఫీస్ పని లేకపోతే ఎంత బాగుండేది!



ఆ రాత్రి మనోజ్ ఫోన్ చేశాడు. ఒకరి మొహం ఒకరు చూడకుండా యాంత్రికంగా టెలిఫోన్‌లో అంత అద్భుతమయిన సంగతి చెప్పటం సరి అయిన పద్ధతి కాదని అనుకుంది ముక్త. అందుకనే అతనితో అనవసరమయిన విషయాలన్నీ ప్రస్తావించింది. చివరికి గీతాదట్ పాటల గురించి ఇంకోసారి చెప్పేందుకు ప్రయత్నించింది కాని తాము అమ్మా నాన్నలు అవబోతున్నట్లు చెప్పనేలేదు! ఏ రకంగా ఆ తీపి కబురుని అతనితో పంచుకోవాలో ఆమె కచ్చితమయిన నిర్ణయానికి రాలేదు. కానీ ఓ నాలుగు ఆల్టర్నేటివ్స్‌తో తయారుగా ఉంది. ఆ తీపి కబురు అతనికి సీదాసాదాగా చెప్పకూడదు!

## నయనతార రూటే వేరు!

**శింబుతో 'వల్లవన్' (తెలుగులో 'వల్లభ') సినిమాలో హాట్ హాట్ సీన్లలో నటించిన నయనతార ఇటీవల 'ఈ' అనే తమిళ సినిమాలోనూ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం తెలుగులో కూడా డబ్ అవుతోంది. ఇందులో ఆమె యాక్ట్ చేస్తున్న ఓ పాటలో కొన్ని అశ్లీల పదాలున్నాయని గ్రహించిన నయనతార ఆ తమిళ దర్శకుడితో వాదించి మరీ పాటని మార్పించిందిట. మరీ అంత అసభ్య పదాలేమిటి? అంటూ విసుక్కుందిట. పోస్టర్లలో అంత 'ఇది'గా దర్శనమివ్వడానికి లేని అభ్యంతరం ఇలా పదాలు పలకడానికి ఏమైంది? అని ముక్కున వేలేసుకున్నారట చెన్నయ్ సినీ జనాలు.**

కాంప్ నుండి మనోజ్ వచ్చేసరికి ముక్త ఇంట్లో లేదు. ఆఫీస్‌కి వెళ్ళింది. మనోజ్ తన ఆఫీస్‌లో రిపోర్ట్ చేశాక తీరిక చూసుకుని ముక్త ఆఫీస్‌కి ఫోన్ చేశాడు. కాంప్ నుండి తిరిగి వచ్చానని ఆమెకి తెలియచేయాలని అతని ఉద్దేశం!

సమయానికి ముక్త సీట్లో లేదు. శైలజ్ ఫోన్ తీసింది. మాట్లాడుతున్నది మనోజ్ అని తెలియగానే ''కంగ్రాట్యులేషన్స్!'' అంది శైలజ. అంత మంచి వార్తని ముక్త మొగుడికి చెప్పకుండా దాచిందన్న విషయం శైలజకి తెలియదు.

మనోజ్ విస్తుపోయాడు. ''కంగ్రాట్యులేషన్సా? ఎందుకు?''

''అదేమిటండీ అలా అంటారేమిటి? పార్టీ తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారా? అదేం లాభం లేదు. ఇప్పుడూ పార్టీ

కావాలి. ఏడు నెలల తరువాత అమ్మాయో అబ్బాయో పుట్టాక అప్పుడూ కావాలి!'' శైలజ ఆలోచించకుండా అనేసింది.

మనోజ్ తెల్లబోయాడు. ఆ సంగతి తను ముక్త ద్వారా కాకుండా థర్డ్ పార్టీ ద్వారా తెలుసుకోవాల్సి రావటం అతనికి అస్సలు నచ్చలేదు. అంతలోనే తేరుకుని ''నాకు ఆఫీసులో పని అయిపోయింది. ఇంటికి వెడుతున్నానని ముక్తకి చెప్పండి'' అనేసి ఫోన్ పెట్టేశాడు.

తరువాత శైలజ ద్వారా ఆ సంగతి తెలుసుకుని ముక్త నిర్ఘాంతపోయింది. మనోజ్‌కి తప్పకుండా కోపం వచ్చి ఉంటుంది!

వెంటనే ముక్త పర్మిషన్ తీసుకుని ఇంటికి వెళ్ళింది. మనోజ్ అక్కడ లేడు!

గంట తరువాత మనోజ్ వచ్చాడు. చేతిలో చాలా పాకెట్లు ఉన్నాయి. సంతోషంతో మొహం వెలిగిపోతున్నది. కోపం వచ్చిన ఛాయలు అసలు లేనే లేవు.

''కంగ్రాట్యులేషన్స్! ముబారక్ బాత్! తల్లిగా నువ్వు తండ్రిగా నేను ప్రమోషన్ పొందబోతున్న ఈ శుభ తరుణాన శుభాకాంక్షలు!'' మూడు భాషలలో చెప్పాడు.


''మనోజ్! నిజానికి నేను నీకే ఎంచక్కా చెప్పాలని..'' అంటూ ఆ తీయటి కబురుని చెప్పకుండా ఎందుకు దాయాల్సివచ్చిందో వివరించే ప్రయత్నం చేసింది ముక్త. అతనా అవకాశం ఇవ్వలేదు. బరా బరా పాకెట్‌లు విప్పాడు. ''ఇది మన పాబుకి..'' అన్నాడు.

''పాబునా?'' అయోమయంగా అడిగింది ముక్త. ''అంటే?''

''పాప పుడుతుందో బాబు పుడతాడో తెలియనప్పుడు పాబు అని వ్యవహరిస్తే సరిపోతుంది కదా!''

''సరిపోదు..!'' తల అడ్డంగా ఊపింది ముక్త. అతని చేతిలో ఉన్న దుస్తులని జెండాలాగా ఊపుతూ అంది. ''మీరు తెచ్చిన డ్రెస్‌లలో ఒక్కటీ సరిపోదు. బాగా పెద్దవవుతాయి. ఇవి మన పాబుకి తొడగాలంటే ఎంత లేదన్నా పుట్టిన తరువాత ఏడాది ఆగాల్సిందే! అయినా ఇప్పుడే ఎందుకు కొన్నారు?''

''ఎందుకంటే నీకూ నాకూ డ్రెస్‌లు కొన్నాను. మరి పాబుకి కొనకపోతే ఎలా? అప్పటికీ షాప్ వాడు అడిగాడు బేబీ వయసు ఎంత అని. ఇంకో ఏడెనిమిది నెలలకి కాని పుట్టదు కదా. అందుకనే మైనస్ ఎనిమిది నెలలు అన్నాను. వాడికి ఎనిమిది నెలలు అని అర్థం అయింది కాబోలు'' అన్నాడు మనోజ్.



ముక్త పగలబడి నవ్వింది. అంతలోనే తన డ్రెస్ చూసి కనుబొమ్మలు చిట్లించింది. ''ఇంత పెద్ద సైజ్ తెచ్చారేమిటి?''

''నువ్వు లావు అవుతావుగా!'' ఆమె ఎలా పెరుగుతుందో అభినయించి చూపించాడు.

ఉడుక్కుంటూనే అతన్ని అల్లుకుపోయింది. అతనికి స్పెషల్‌గా చెప్పాలనుకున్న తన ప్లాన్ బెడిసికొట్టింది. శైలజ ద్వారా అతను ఆ శుభవార్త తెలుసుకున్నాడు. అయినా అతనికి కోపం రానందుకు ముక్త పొంగిపోయింది.

అంత మంచి వార్త అతనికి చెప్పకుండా ఎందుకు దాచాల్సివచ్చిందో వివరించింది ముక్త.

''మీకు నామీద కోపం రాలేదా?'' అడిగింది.

మనోజ్ నవ్వాడు. ''శైలజాదేవి నాకు ఆ సంగతి చెప్పగానే ఇంత మంచి వార్తని నాకు నువ్వు చెప్పలేదని భలే కోపం వచ్చింది. ఆ బ్యాడ్ మూడ్ లోనే షాపింగ్ చేయటం మొదలుపెట్టాను. నువ్వు ఎదురయితే నాలుగూ దులిపేయాలని అనుకున్నాను. కొంతసేపటికి చల్లబడ్డాను. మన ముద్దుల భవితని ఇంకొన్ని నెలలు అతి భద్రంగా మోయాల్సిన నీతో పోట్లాడటం సరికాదని అప్పుడు స్ఫురించింది నాకు. నువ్వు దాచిపెట్టావంటే దానికి ఏదో బలమయిన కారణం ఉండే ఉంటుంది అని తోచింది. అంతే అయి ఉంటుంది అని అనుకున్నకొద్దీ వికలమయిన మనసు ప్రశాంతంగా అయింది.''

అతను చెప్పటం అయిపోయిన చాలాసేపటివరకూ అతన్నే చూస్తూ ఉండిపోయింది ముక్త.

''ఏమిటా చూపు?'' మనోజ్ అడిగాడు.

''పురుషార్థాలలో మీకు ఇష్టమయినది ఏమిటి?'' ముక్త అడిగింది.

''అదేం ప్రశ్న?'' మనోజ్ ఆశ్చర్యంగా అడిగాడు. ''అయినా నువ్వు అడిగింది బెడ్‌రూమ్‌లో కాబట్టి 'మూడో పురుషార్థం' అని చెబుతాను. ఏం నీకు కూడా అదే ఇష్టం కాదా?''

''నేను ప్రశ్న మారుస్తున్నాను. ఆ నాలుగులోనూ గొప్పది ఏమిటి?''

''ప్రశ్న మారినా జవాబు మార్చను. నా ఓటు మూడోదానికే''

''కాని నా ఓటు మాత్రం రెండోదానికే'' ముక్త నవ్వింది.

''రెండా?!'' మనోజ్ తల గోక్కున్నాడు. ''అర్థము... అంటే డబ్బులు గొప్పవి అనుకుంటున్నావా?''

''అర్థము గొప్పది అనుకుంటున్నాను. కాని నా ఉద్దేశంలో అర్థం అంటే డబ్బులు కావు'' సస్పెన్స్ పెంచటం కోసం అన్నట్లు ముక్త ఆగింది. ''నన్ను అడిగితే అర్థం అంటే... జీవిత భాగస్వామిని అర్థం చేసుకోవటం. అలా చక్కగా మీరు అర్థం చేసుకున్నారు చూడండి. గీతాదత్ పాటల ప్రోగ్రామ్‌ని నేను చూసినా, ఈ వార్తని మొదటగా మీకు తెలిపిన వ్యక్తిని నేను కాకపోయినా... ఆగ్రహం తెచ్చుకోలేదు కదా..అదీ నా అభిప్రాయంలో అర్థం చేసుకోవటం అంటే.. అప్పుడు... అప్పుడు అలా అర్థం చేసుకుంటే మూడో పురుషార్థం ఇంకా మధురంగా అవుతుంది. నాలుగోది బెడ్రూమ్‌లోనే అందుకోవచ్చు''

రెండో పురుషార్థానికి ఆమె చేసిన వ్యాఖ్యానం మనోజ్‌కి గొప్పగా నచ్చింది. ''నిజంగానే ఇంకా మధురంగా అవుతుందా'' అని ముక్త చెవిలో గుసగుసగా అన్నాడు. ముక్త నవ్వుతూ అతనికి మరింత దగ్గరయింది. ☆

## లారెన్స్ సంగీతం

**డాన్సర్‌గా కెరీర్‌ని ప్రారంభించిన లారెన్స్ ఆ తర్వాత డాన్స్ డైరెక్టర్ అయి, హీరో అయి 'మాస్' సినిమాతో దర్శకుడిగా కూడా మారాడు. ఇప్పుడాయన సంగీత దర్శకత్వం కూడా నిర్వహించాలని అనుకుంటున్నాట్ట. నాగార్జున హీరోగా నిర్మాణం కానున్న కొత్త సినిమాకి లారెన్స్ దర్శకత్వంతోపాటు సంగీతాన్ని కూడా సమకూరుస్తున్నాడు. బహుశా ఈ సినిమాకి 'డాన్' అనే టైటిల్‌ని ఖరారు చేయవచ్చని సినీ వర్గాల ద్వారా వినికిడి.**